[2010] 4 SCR 604

# అక్లూ అహిర్
# వర్సెస్
# బిహార్ రాష్ట్రము
# (క్రిమినల్ అప్పీల్ నెం.836/2009)
# మార్చ్ 11, 2010
# [హరిజిత్ సింగ్ బేడి మరియు సి.కె.ప్రసాద్, న్యాయమూర్తులు]

శిక్ష స్మృతి, 1860.

సెక్షన్లు 302/34 మరియు 307 – ముద్దాయి–అప్పీలుదారుడి ద్వారా కాల్చబడినట్లుగా చెప్పబడిన తుపాకి గుండు లక్ష్యాన్ని తప్పింది. తోటి ముద్దాయి చేత కాల్చబడిన తుపాకి గుండు బాదితుడికి తగిలి అతనికి మరణాన్ని కలిగించింది–ముద్దాయి–అప్పీలుదారుడి పై సెక్షన్ 307 ప్రకారము దోష నిరూపణ చేయబడింది – మిగతా ఎనిమిది మంది పైన u/s 302/34 ప్రకారము దోష నిరూపణ కావింపబడింది – ఉన్నత న్యాయస్థానము చేత ఆరుగు ముద్దాయిలు నిర్దోషులుగా విడుదల చేయబడినారు – ముద్దాయి పైన u/s 307 ప్రకారము దోషనిరూపణ జరిగినదానిపై ఈ అప్పీలు. **నిర్వహణ:** అభియోగ దారుల సాక్ష్యమునందు సంపూర్తిగా అప్పీలుదారుడు మరియు తోటి ముద్దాయిల గురుంచి ముందటి కలయిక గాని ముందు సమావేశము గురుంచిగాని ఎలాంటి సలహాలేదు. కొంత మంది ముద్దాయిల మద్య మరియు ఫిర్యాది–పార్టీ మద్య పూర్వ శత్రుత్వము వున్నదనేది సమ్మతించబడింది, కానీ ఏ ముద్దాయి పైన శత్రుత్వము ఆపాదించబడిందో, వాస్తవాల దృష్ట్యా అతడు నిర్దోషిగా విడుదల చేయబడినాడు మరియు ఈ వాస్తవము ఏ విధంగానూ ముద్దాయికి వ్యతిరేకముగా పనిచేయదు – ముద్దాయిలంతా అతి దగ్గర నివాసితులన్న విషయాన్ని గమనించాలి – అందువలన, సంఘటన స్థలము వద్ద జరిగిన శబ్దమునకు ఆకర్షితులైనారని మరియు ముందు చేసుకున్నా ప్రణాళిక ప్రకారము అందరూ హత్య చేయుటకు కలసి రాలేదను విషయాని కొట్టీ పడవేయలేము – ఏ విధంగానైనా, ముందే సమావేశము జరిగినట్లుగా చెప్పుటకు ఎలాంటి సాక్ష్యము లేదు – అప్పీలు దారునిపట్ల సెక్షన్ 302/34 IPC ప్రకారము దోషనిరూపణ సరియైనదికాదు. అప్పీలుదారుడు కాల్చిన తుపాకి గుండు లక్ష్యాన్ని తప్పిందన్ని వాస్తవము దృష్ట్యా సెక్షన్ 307 ప్రకారము అతని దోషనిరూపన సరియైనదే – కానీ, శిక్ష పది సంవత్సరముల నుండు ఏడు సంవత్సరములకు తగ్గించ బడింది.

క్రిమినల్ అప్పిలేటు అధికార పరిధి – క్రిమినల్ అప్పీలు నెం.836/2009.

పాట్నా ఉన్నత న్యాయస్థానము యొక్క క్రిమినల్ అప్పీలు నెం.36/2000 నందు 29.10.2003 నాడు వెలువరించిన తీర్పు మరియు ఉత్తరువులనుండి.

శ్రీ P.S. మిశ్ర ; శ్రీ ఉపేంద్ర మిశ్ర ; శ్రీ ధృవ్ Kr..ఝ, శ్రీ తగత్ హర్షవర్ధన్; శ్రీ పవన్ కుమార్; శ్రీ పవన్ Kr. శ్రన్ అప్పీలుదారుని కొరకు.

శ్రీ రిటేశ్ కేఆర్. చౌదరి (శ్రీ గోపాల్ సింగ్ కొరకు) ప్రతివాది తరపున.

ఈ క్రీంది ఉత్తరువులు న్యాయస్తానము చేత వెలువరించ బడినవి

ఉత్తరువులు

ఈ క్రింద తెలుపబడిన వాస్తవాల వలన, ప్రత్యేక అనుమతి దరకస్తూ ద్వారా ఈ అప్పీలు ఉత్పన్నమవుతున్నది.

10వ జనవరి, 1981 నాడు సాయంత్రము 6.00 గంటలకు, తమ పశువులను మేపిన అనంతరము, తన తండ్రితో పాటుగా కిశోర్ భగత్ ఇంటికి వచ్చినాడు. వారు దర్వాజాలోనుండి ప్రవేశించు తుండగా, ముద్దాయిలలో ఒకరైన, గర్జు అహీర్ (మృతిచెందినాడు) ఉత్తరము నుండి ప్రవేశించి, కిశోర్ భగత్ తో దాణా యంత్రమును తిరిగి యివ్వమని కోరినాడు. అయితే, కిశోర్ భగత్, అట్లు చేయుటకు నిరాకరించినాడు, అందువలన గర్జు, అతనిపై ఒక తుపాకి గుందు కాల్చినాడు, అయితే అది లక్ష్యాన్ని తాకలేదు. తదుపరి, అప్పీలుదారుడు–అక్లూ అహీర్,అదే దిక్కునుండి వచ్చి ఇంకొక తుపాకి గుండును కిశోర్ భగత్ వైపు కాల్చినాడు అదికూడా లక్ష్యాన్ని తప్పింది. ఈ దాడిని అనుసరిస్తూ, సురేశ్ సింగ్ మరియు బ్రిజ్ మోహన్ అహీర్ కూడా అక్కడికి వచ్చి, సురేశ్ సింగ్, అతని అనుచరుడికి ఒక తూటా అందచేసినాడు, అతను వెంటనే తుపాకిని పేల్చినాడు, అది కిషోర్ భగత్ యొక్క ఛాతీ మరియి కదుపునందు తగలి అతడు ఆ స్తలమునందే చనిపోయినాడు. అనేకమంది ఇతర ముద్దాయిలు, సంప్రదాయ ఆయుదములతో తదుపరి, కిశోర్ భగత్ పై దాడిజరిపి, అతనికి అనేక గాయములు చేసిన తదుపరి, శవమును యెక్కడ పడిందో అక్కడే వదిలి పరిగెత్తినారు.

దర్యాప్తు పూర్తి అయిన అనంతరము, ముద్దాయి–బ్రిజ్ మోహన్ అహిర్ సెక్షన్ 302 ఐపిసి ప్రకారము చేయబడిన నేరము యొక్క అభియోగము మోపబడినాడు; మిగతవారంత సెక్షన్

302/34 ఐపిసి ప్రకారము అభియోగము మోపబడినారు. గర్జు అహిర్ మరియు ఆక్లూ అహిర్, ప్రస్తుత అప్పీలు దారుడు సెక్షన్ 307 ఐఐపిసి మరియు ఆయుధ చట్టము యొక్క సెక్షన్ 27 ప్రకారము కూడా అభియోగము మోపబడినారు. సెషన్స్ న్యాయస్థానము, తన యొక్క తీర్పు నందు అందరూ ముద్దాయిలపైనా అభియోగ కథనము, సందేహమునకు అతీతముగా ఋజువు అయిందని, గర్జు అహిర్ (విచారణ సమయమునందు మృతి చెందినవాడు) తప్ప అందరిపైన దోష నిరూపణ జరిగిందని, వారి పై మోపిన అభియోగముల ప్రకారము వారు శిక్షకు అర్హులని ప్రకటించింది. తదనంతరము, ఈ విషయము ఉన్నత న్యాయస్త్యనమునకు అప్పీలు చేయబడింది మరియు ఉన్నత న్యాయస్థానము విచారణ న్యాయస్థానము యొక్క తీర్పును, పాక్షికంగా వెనుకకు తిప్పి, వైద్యుని వాంగ్మూలము ప్రకారము సంప్రదాయ ఆయుధములు ధరించినవారు ఎవరు గాయములు చేయలేదని, వారు నిర్దోషులుగా విడుదల చేయుటకు అర్హులని తీర్మానించింది. అయితే, సురేశ్ సింగ్, బ్రిజ్ మోహన్ అహిర్ మరియు అక్లూ అహిర్ దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టివేసింది. ఆకలూ అహిర్ యౌొక్క ప్రేరణపై, ఈ న్యాయస్థానమునందు ప్రస్తుత అప్పీలు దాకలు చేయబడింది.

శ్రీ P.S.మిశ్రా, విజ్ఞుడైన సీనియర్ న్యాయవాది, వాదనలు ఆలకించు క్రమములో ఒకే ఒక వాదన లేవనెత్తినాడు. హత్య గావించిన ఇద్దరు తోటి ముద్దాయిలతో, హత్య చేయవలెనన్న ఉమ్మడి లక్ష్యము అప్పీలు దారునికి కలదని చెప్పుటకు ఎలాంటి సాక్ష్యము లేదని అందువలన సెక్షన్ 34 ఐపిసి నందు అతనిని చేర్చుట సరికాదని ఏత్తి చూపినాడు. అతను నాలుగు సమూహములుగా ముద్దాయిలు వున్నారని చూపినాడు – మొదటిది గర్జు అహిర్ (మృతి చెందినాడు); రెండవది అక్లూ అహిర్, ఇచటి అప్పీలుదారుడు, మరి మూడవ వారు సురేశ్ మరియు బ్రిజ్ మోహన్ అహిర్ చివరిగా ఉన్నత న్యాయస్థానము చేత నిర్దోషులుగా విడుదల చేయబడిన ఆరుగురు ముద్దాయిలు. అతను, ఇంకా కిషోర్ భగత్ వైపు పేల్చిన గుండు ఏదైతో లక్ష్యాన్ని తప్పిందో, దాని ప్రకారము నిందితుడని ఊహించినప్పటికి కూడా, సెక్షన్ 307/34 ఐపిసి ప్రకారము విధించిన పది సంవత్సరముల కఠిన కారగార శిక్ష ను తగ్గించ వలసిందని నివేదించినాడు.

అయితే, శ్రీ రితేశ్ చౌదరి, విజ్ఞుడైన రాష్ట్ర న్యాయవాది, వాస్తవానికి ముద్దాయిలు, తమ మద్యగల శత్రుత్వము, మొత్తాన్ని పరిష్కరించుకొనుటకు, కిశోర్ భగత్ మరియు అతడి తండ్రిని హత్య చేయవలెనన్న ఉమ్మడి లక్ష్యము తో వచ్చినారని నివేదించినాడు. అందువలన ఉన్నత న్యాయస్థాము యొక్క తీర్పును ధృవ పరచవలసిన అవసరమున్నదని నివేదించినాడు.

సంబందిత వాస్తవాలన్నీ పైన యివ్వబడినవి. అభియోగ దారుల సాక్ష్యమునందు సంపూర్తిగా అప్పీలుదారుడు మరియు తోటి ముద్దాయిల గురుంచిన ముందటి కలయిక గాని ముందు సమావేశము గురుంచిగాని ఎలాంటి సలహాగా ఉన్నట్లుగా మనము అభియోగ సంస్థ యొక్క సాక్ష్యమునందు గమనించలేకున్నాము. కొంత మంది ముద్దాయిల మద్య మరియు ఫిరాది–పార్టీ మద్య పూర్వ శత్రుత్వము వున్నదనేది సమ్మతించబడింది, కానీ ఏ ముద్దాయి పైన శత్రుత్వము ఆపాదించబడిందో, వాస్తవాల దృష్ట్యా అతడు నిర్దోషిగా విడుదల చేయబడినాడు మరియు ఈ వాస్తవము ఏ విధంగానూ ముద్దాయికి వ్యతిరేకముగా పనిచేయదు.

ముద్దాయిలు అందరూ, ఒకరికి ఒకరు చాలా దగ్గరలో నివసించుతున్నారని, గర్జు అహిర్ మొదటి దాడి జరిపినప్పుడు వచ్చిన శబ్దము వలన వారందరు సంఘటన స్థలమునకు ఆకర్శింపబడినారు అన్న విషయము గమనించాలి. ఇరు పక్షాల వారు, 25 ఇల్లులు, ఏవైతే ఒక గుంపుగుగా వున్నోయో. అట్టి పోఖ్రాటుల అను గ్రామము నందు నివసిస్తున్నారు అన్న విషయము సాక్ష్యము నందు రాబడింది. అందువలన అట్టి శబ్దము వల్ల వారు సంఘటన స్తలమునకు ఆకర్షింబడే అవకాశము మరియు వారు అందరూ, హత్య చేయవలెన్న లక్ష్యముతో, ముందస్తు ప్రణాళిక లేకుండా వచ్చి నారన్నా విషయమును కొట్టివేయలేము. ఆక్లూ అహిర్ మరియు బ్రిజ్ మోహన్ అహిర్ ఒకే గడ్డి వాము నుండి వచ్చి రన్నది, వారు దాడి చేయుటకు ముందస్తు ప్రణాళిక మరియు ముందస్తు సమావేశము కలదని శ్రీ చౌదరి గారి ద్వారా సలహా యివ్వబడింది.

అయితే, మేము PW–5, రామ శంకర్ యాదవ్, ప్రత్యక్ష సాక్షి యొక్క సాక్ష్యము నుండి, సంఘటన స్తలము దగ్గర రెండు వేరు వేరు గడ్డి వాములు కలవని, ఇద్దరు ముద్దాయిలు వేరు వేరు గడ్డి వాముల వెనుక భాగమునుండి వచ్చినారాని చూడగలము. ఏది ఏమైనప్పటికి ముందస్తు సమావేశము కలదన్న విశయాన్ని సూచించిటకు ఎట్టి సాక్ష్యము లేదు. మేము, అందువలన, అప్పీలుదారుని యొక్క నేరము సెక్షన్ 302/34 ప్రకారము నిరూపించబడిందని చెప్పలేము. అప్పీలుదారునిచేత కాల్చ బడిన తుపాకీగుండు లక్ష్యాన్ని తప్పిందన్న కారణముచేత, అతని యొక్క సెక్షను 307 ప్రకారము దోష నిరూపణ కొనసాగించాలి. అయితే, అతని యొక్క పది సంవత్సరముల శిక్ష ఐదు సంవత్సరములకు తగ్గించ బడింది.

ఈ మార్పుల తో అప్పీలు కొట్టివేయబడింది.

**అప్పీలు కొట్టివేయబడినది**

అనువదించబడిన ఆంగ్ల పుటలు:6

సంబంధిత తెలుగు పుటలు:10

అనువాదకుడు: సత్యనారాయణ బివి.